# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 146 ప్రకాశం, బుధవారం 25- 02 - 2026 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## పట్టణ జిల్లా బాలుర హై స్కూల్ పాఠశాలలో వృత్తి విద్య లో భాగంగా ఎలక్ట్రానిక్స్ ట్రేడ్ విద్యార్థులకు విద్యుత్ సబ్ స్టేషన్ పారిశ్రామిక సందర్శన




**క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్ ,**పట్టణ జిల్లా బాలుర హై స్కూల్ పాఠశాలలో వృత్తి విద్య లో భాగంగా ఎలక్ట్రానిక్స్ ట్రేడ్ విద్యార్థులకు విద్యుత్ సబ్ స్టేషన్ పారిశ్రామిక సందర్శన సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్శన కందుకూరు మండలంలోని కోఊరు రోడ్ లో ఉన్న 132/33 కెవి సబ్జెస్టేషన్లోనిర్వహించబడింది. సబ్జెస్టేషన్ అసిస్టెంట్ మెయింటెన్ ఇంజనీర్ యం. శోభా రాణి అనుమతితో విద్యార్థులకు సందర్శనకు అవకాశం కల్పించబడింది. శోభా రాణి మార్గదర్శకత్వంలో విద్యార్థులు సబ్బేషన్ పనితీరును సమగ్రంగా పరిశీలించారు. ఈ కార్యక్రమాన్ని ఎలక్ట్రానిక్స్ ట్రైనర్ , ఐటీ ట్రైనర్ ప్రతాప్ రెడ్డి ప్రసాద్ పర్యవేక్షణలో నిర్వ హించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.నరసింహ మూర్తి ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రమణయ్య స్టాఫ్ సెక్యూరిటీ అయిన చిత్తూరీ.వెంకటేశ్వర్లు అనుమతితో ఈ విద్యా కార్యక్రమం చేపట్టారు. సబ్ స్టేషన్ సందర్శనలో విద్యార్థులు ట్రాన్స్ ఫార్మర్ల పని విధానం, విద్యుత్ సరఫరా విధానం, హై వోల్టేజ్ లో వోల్టేజ్ లైన్ల నిర్వహణ, భద్రతా నియమాలు వంటి అంశాలపై అవగాహన పొశీదారు. అక్కడి సిబ్బంది విద్యార్థులకు ప్రత్యక్షంగా వివరాలను అందించారు. ఈ సందర్శన ద్వారా విద్యార్థులు ప్రాయోగిక జ్ఞానం సంపాదించి, ఎంతో ఆసక్తితో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు యం.నరసింహ మూర్తి ప్రారంభించారు. కార్యక్రమంలో ఇతర బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. ఇలాంటి పారిశ్రామిక సందర్శనలు విద్యార్థుల సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడంతో పాటు వృత్తి విద్య పట్ల ఆసక్తిని మరింతగా పెంచుతాయన్నారు.

## సోమిశెట్టిని, ఇల్లూరిని కలిసిన కందుకూరు ఆర్యవైశ్యులు



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, ,**కుడా చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, వాసవి సత్ర సముదాయాల ప్రధాన కార్యదర్శి ఇల్లూరి లక్ష్మయ్య కందుకూరు విచ్చేసిన సందర్భంగా వారిని ఆదిత్య హోటల్ నందు ఆర్యవైశ్య మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, మాజీ కౌన్సిలర్ చీదెళ్ళ పిచ్చయ్య, ఆర్యవైశ్య నాయకులు చీదెండ్ల వేణుగోపాలరావు, కోటా కిషోర్ బాబు, రవ్వా శ్రీనివాసులు, ఇన్నమూరి శ్రీనివాసులు, చీదెండ్ల సోమశేఖర్, గుర్రం చినఅల్లూరయ్య, రామారావు, బాలకృష్ణ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా పోటీ చేయబోతున్న ఇల్లూరు లక్ష్మయ్యకు మద్దతు తెలిపారు.

## పథకాలను సద్వినియోగం చేసుకోండి.. ఏపీఎం సురేష్






ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కందుకూరి ఏపీఎం టి. సురేష్ పొదుపు మహిళలకు సూచించారు. వెలుగు కార్యాలయంలో మండల స్థాయి పొదుపు కార్యకర్తలకు సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి ఎం ఈ జి పి పి ఎం జి వై తదితర పరిక పథకాలు మహిళా అభివృద్ధికి దోహదం చేస్తాయన్నారు .సిసి అనిత మాట్లాడుతూ ఫుడ్ అండ్ న్యూట్రిషన్ పథకం వల్ల కలిగే లాభాలను వివరించారు. ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ డిఆర్పి బాలచంద్ర మాట్లాడుతూ పరిశ్రమ స్థాపించడానికి ఈ రంగంలో 35 శాతం రాయితీతో కూడిన రుణం అందిస్తామన్నారు లబ్ధిదారుడి వ్యాపార అభివృద్ధికి ఆర్థిక తోడ్పాటు కల్పిస్తామని సూచించారు సాంకేతిక శిక్షణ మార్కెటింగ్ సహాయం తదితర అంశాలు ద్వారా లాభం పొందవచ్చు అని ఆయన వివరించారు . ఈ కార్యక్రమంలో సిసి శ్రీకాంత్ దేవిక, సిబ్బంది పద్మజ, రజనీ, తదితరులు పాల్గొన్నారు.



**క్రైమ్ కౌంటర్ న్యూస్.... ప్రకాశం జిల్లా....**ఈరోజు మధ్యాహ్నం అమరావతి సచివాలయం నందు ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ ,ని ఒంగోలు శాసనసభ్యులు శ్రీ. దామచర్ల జనార్ధన్ రావు . మర్యాదక పూర్వంగా కలవడం జరిగినది. నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులపై వారితో జనార్ధన్ , చర్చించి ప్రతిపాదనలు అందజేయడం జరిగినది.....

## కాణిపాకం ఆలయానికి 18.60 ఎకరాలు



**క్రైం కౌంటర్ న్యూస్ :** చిత్తూరు, ఫిబ్రవరి 24: కాణిపాకం ఆలయానికి 18.60 ఎకరాలను కేటాయించడంతో పాటు ఎస్ఆర్‌పురం మండలంలో మహిళా డిగ్రీ కాలేజీని మంజూరు చేస్తూ మంగళవారం జరిగిన క్యాబినేట్ మీటింగులో నిర్ణయం తీసుకున్నారు.

కూటమి ప్రభుత్వం కాణిపాక ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇప్పటికే టీటీడీ ద్వారా ఆలయ అభివృద్ధికి రూ.25 కోట్లను కేటాయించింది. ఎమ్మెల్యే మురళీమోహన్ ఆధ్వర్యంలో మాస్టర్ ప్లాన్ అమలుకు కసరత్తు చేస్తోంది. తాజాగా ఆలయ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని 18.60 ఎకరాలను కేటాయించింది. దీనికి మంగళవారం మంత్రివర్గం ఆమోదం తెలిపింది. తవణంపల్లె మండలం పట్నం గ్రామంలో సర్వే నెంబరు 772/1లో 10.44 ఎకరాలు, 772/19లో 8.16 ఎకరాలు చొప్పున మొత్తం 18.60 ఎకరాల భూమిని కేటాయించారు. మార్కెట్ విలువ ఎకరాకు రూ.8.75 లక్షలు చెల్లించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రాంతాన్ని భవిష్యత్తు అవసరాలు, ఆలయ అభివృద్ధి కోసం వినియోగించడంతో పాటు ధ్యాన మందిరం ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది.

వేద పాఠశాల కూడా...

మాస్టర్ ప్లాన్ అమల్లో భాగంగా కాణిపాక ఆలయాన్ని భారీ మార్పులతో అభివృద్ధి చేయనున్నాం. ఇప్పటికే టీటీడీ నుంచి రూ.25 కోట్లను తెచ్చాం. దాతల ద్వారా కూడా ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం. పాలనాపరమైన సంస్కరణలు తెచ్చాం. గోశాల ఏర్పాటు చేయనున్నాం. వేద పాఠశాలను సీఎం ఆమోదించారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయి.

– మురళీమోహన్, పూతలపట్టు ఎమ్మెల్యే

యువగళం పాదయాత్ర 200 కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా కార్వేటినగరం మండలం కత్తెరపల్లెలో నారా లోకేశ్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. స్థానికుల డిమాండ్ మేరకు అధికారంలో వచ్చాక జీడీనెల్లూరు నియోజకవర్గంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేస్తామని హామీనిచ్చారు. దానికి అనుగుణంగా ఎస్ఆర్‌పురం మండలంలో ఏర్పాటు చేసేందుకు మంగళవారం క్యాబినేట్ నిర్ణయం తీసుకుంది. వచ్చే విద్యా సంవత్సరం (2026–27) నుంచి తరగతులు ప్రారంభించాలని నిర్ణయించారు. ఇక్కడి హైస్కూల్ భవనాల్లోనే తాత్కాలికంగా తరగతుల్ని నిర్వహించనున్నారు. 30 కిలోమీటర్ల పరిధిలో మహిళా కాలేజీ లేని సమస్యకు పరిష్కారం లభించినట్లైంది. 5 ఎకరాల్లో డిగ్రీ కాలేజీ

మాది వెనుబడిన నియోజకవర్గం. విద్యాసంస్థలన్నీ తిరుపతి, చిత్తూరు ప్రాంతాలకే పరిమితమయ్యాయి. మా ప్రాంతంలో మహిళా డిగ్రీ కాలేజీ ఏర్పాటుకు ప్రయత్నించాను. పాదయాత్రలో మాటిచ్చిన నారా లోకేశ్‌కు పలుమార్లు గుర్తు చేశాను. వచ్చిన అధికారుల బృందానికి హైస్కూల్‌కు చెందిన 5 ఎకరాల ఖాళీ స్థలాన్ని చూపించాను. వచ్చే విద్యాసంవ్సరం నుంచి తరగతులు ప్రారంభమవుతాయి. ఆ ఐదు ఎకరాల్లో సొంత భవనాల్ని నిర్మిస్తాం.

## ముఖ్యమంత్రి ... మా విద్యార్థుల భవిష్యత్తు కాపాడండి, మార్కాపురం ఏబీవీపీ డిమాండ్




**క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా...** మార్కాపురం ప్రాంతంలో ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ, పీజీ కళాశాలలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఏబీవీపీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. నగర్ కార్యదర్శి పవన్ మాట్లాడుతూ , పశ్చిమ ప్రకాశం వెనుకబడిన ప్రాంతమైన మార్కాపురాన్ని జిల్లా చేసినందుకు ధన్యవాదాలు తెలిపినా, విద్యా సదుపాయాల లోపం వల్ల పేద విద్యార్థులు ప్రైవేట్ కాలేజీలకు వెళ్లాల్సి వస్తోందని ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ కళాశాల కోసం కోరుతున్నప్పటికీ ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఎయిడెడ్ కళాశాలను మూత పడ్డాయి! మార్కాపురానికి మంజూరైన మెడికల్ కాలేజీ పనులను వెంటనే పునఃప్రారంభించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని, లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ఉద్యమానికి దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ గురునాథ్, విభాగ్ ాఖీణ కన్వీనర్ నారాయణ, మార్కాపురం భాగ్ కన్వీనర్ రామకోటి రెడ్డి, ఏబీవీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.....

## శ్రీ వివేక డిగ్రీ కాలేజీ విద్యార్థుల విజయభేరి

**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు**,ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం డిగ్రీ మూడవ సంవత్సరము ఐదవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో కందుకూరు శ్రీ వివేకా డిగ్రీ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు తెలిపారు. బి.సి.ఎ విభాగంలో ప్రథమ స్థానం సిహెచ్ నీరజ (92%) ద్వితీయ స్థానం బి.నందిని (90%)తృతీయ స్థానం సిహెచ్ లక్ష్మీ సాయి వాసంతి (85%),బీకాం విభాగమునందు ప్రథమ స్థానం శశికాంత్ (91%) ద్వితీయ స్థానం జె.శ్రావణి ఉ ఏ.లావణ్య (82%)
బీఎస్సీ విభాగంలో పి.శ్రీహిత ప్రథమ స్థానం (90%) ద్వితీయ స్థానం పి.నరేష్ (87%) తృతీయ స్థానం జి. కీర్తన(85%) సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థిని విద్యార్థులను ఉపాధ్యాయ సిబ్బందిని బి.ఆర్ ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు,బి.నరేంద్ర బాబు లు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అబ్బూరి వెంకటేశ్వర్లు,అకాడమిక్ ఇన్చార్జి డి. శ్రీనివాసులు మరియు అధ్యాపక అధ్యభాకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులను అభినందించడం జరిగినది.

## భర్త వేధింపులు.. రైలు కింద పడి భార్య ఆత్మహత్య



**క్రైమ్ కౌంటర్ న్యూస్... ప్రకాశం జిల్లా....** ఇంకొల్లుకు చెందిన కిషోర్ బాబుకు, గుంటూరు జిల్లా పొన్నూరుకు చెందిన వైష్ణవితో 9 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. ఉద్యోగ రీత్యా దంపతులిద్దరూ గురజాలలోని సాయి బృందావన్ కాలనీలో నివాసముంటున్నారు. వీరికి రోషన్ (6) అనే కుమారుడు ఉన్నాడు. రోషన్ పుట్టిన రెండేళ్ల తర్వాత భర్త వేధింపులు పెరిగాయి. దాంతో గురజాల రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కింద పడి వైష్ణవి ఆత్మహత్య చేసుకుంది. పట్టాలపై కొన ఊపిరితో ఉన్న వైష్ణవిని ఆస్పత్రిలో చేర్చినా ఫలితం లేకుండా పోయింది..

## నిబంధనలను పాటించకపోతే కఠిన చర్యలు.. సిడిపిఓ ఉషారాణి



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** గర్భవతులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని ఐసిడిఎస్ సిడిపిఓ ఉషారాణి అన్నారు. ఐసిడిఎస్ కార్యాలయంలో అంగన్వాడి కార్యకర్తల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. కేంద్రాలను నిర్ణీత వేళలలో తీసి ఉంచాలని చెప్పారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు లక్ష్మీదేవి, నీలాంబరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి సి ఎం చంద్రబాబు సభను జయప్రదం చేయండి..

అంచూరి వెంకటరెడ్డి(పామూరు మండల టిడిపి ఉపాధ్యక్షులు)



**పామూరు, ఫిబ్రవరి 24, క్రైం కౌంటర్** ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు,నియోజకవర్గ శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అదేశాలమేరకు పామూరు మండలం టిడిపి ఉపాధ్యక్షులు అంచూరి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నేడు వెలుగొండ ప్రాజెక్ట్ మార్కాపురంలో జరిగే బహిరంగ సభకు టిడిపి కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరుకావాలని ఒక ప్రకటనలో కోరారు.

# రేపు ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లు చేసిన మార్కాపురం జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్.,


### బందోబస్తు సమర్థవంతంగా నిర్వర్తించేందుకు పోలీసు అధికారులు మరియు సిబ్బందికి బ్రీఫింగ్ నిర్వహించిన జిల్లా ఎస్పీ

### బందోబస్తు నిర్వహించే సమయంలో విధులు పట్ల పోలీస్ సిబ్బంది అప్రమత్తతో ఉండాలి: జిల్లా ఎస్పీ















**క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా....** రేపు దోర్నాల మండలంలోని సొరంగాల నుంచి సాగర్ జలాశయానికి నీటిని తరలించే ఫీడర్ కెనాల్ శంకుస్థాపన కార్యక్రమం మరియు మార్కాపురం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీ నారా చంద్రబాబు నాయుడు హాజరు కానున్న నేపథ్యంలో మంగళవారం జిల్లా ఎస్పీ , బందోబస్తు విధులలో పాల్గొనబోయే పోలీసు అధికారులతో బ్రీఫింగ్ సమావేశాన్ని నిర్వహించి బందోబస్తు విధులపై దిశానిర్దేశం చేశారు.
జిల్లా ఎస్పీ , మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కార్యక్రమం ప్రారంభం నుండి ముగిసే వరకు బందోబస్తు విధులు నిర్వర్తించే అధికారులు మరియు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వారికి కేటాయించిన స్థలాలకు నిర్దేశించిన సమయానికి విధులకు హాజరు కావాలని సూచించారు. హెలిప్యాడ్, సభ వేదిక, వీఐపీ రూట్ బందోబస్తు, గ్యాలరీలు, ముఖ్యంగా పార్కింగ్ ప్రదేశాలలో భద్రతాపరమైన అంశాలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అవసరమైన చోట్ల బారికేడ్లను ఏర్పాటు చేయాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, ఎక్కడా అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సిబ్బంది తమకు కేటాయించిన పాయింట్ల వద్ద అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. బయట నుండి వచ్చే వాహనాలు కేటాయించిన స్థలాలలోనే పార్కింగ్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. సభ ప్రాంగణంలోకి ప్రవేశించే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఎవరైనా తమ విధులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.
ముఖ్యమంత్రి గారి పర్యటనకు వచ్చే ప్రజలు తమకు కేటాయించిన ప్రదేశాల్లోనే వాహనాలను నిలపాలని, అలాగే వెళ్లేటప్పుడు కూడా క్రమపద్ధతిలో వెళ్లాలని సూచించారు. అదేవిధంగా పోలీసు శాఖ విధించిన నిబంధనలు మరియు సూచనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.
సభా ప్రాంగణంకు వచ్చే ప్రజలు మరియు అధికారులు తమ వాహనాలను క్రింది ప్రదేశాలలో పార్క్ చేయవలెను 1)సాధారణ ప్రజల వాహనాలు , ూ. ఎ.ూతీఝఱఝఱ హాస్పిటల్ ఉత్తర వైపు
2). ఎల్వీ ప్రసాద్ హాస్పిటల్ ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశాలలో
3)గవర్నమెంట్ అధికారిక వాహనాలు
4)ప్రజలు , కాశీనాయన టెంపుల్ సమీపంలో
5) ఇందిరమ్మ కాలనీ, తర్లపాడు రోడ్‌లో
6)వీఐపీ వాహనాలు -- ూతీఱ ూఝఱ దీఝశ్రీఝఱయఱ ూఎష్ట్రశీశ్రీ దక్షిణ వైపు పార్కింగ్ ప్రదేశంలో సూచించిన ప్రదేశాల్లోనే వాహనాలను పార్క్ చేయవలెను.
ముఖ్యమంత్రి , మార్కాపురం జిల్లా పర్యటనకు పోలీస్ యంత్రాంగం పకడ్బందీగా భద్రత ఏర్పాట్లు చేపట్టిందని జిల్లా ఎస్పీ , తెలిపారు. ఈ బందోబస్తు నిమిత్తం 2 ఏఎస్పీలు, 9 మంది డిఎస్పీలు, 37 సీఐలు, 90 మంది ఎస్ఐలతో పాటు 1162 మంది హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు, స్పెషల్ పార్టీ సిబ్బంది ఏఆర్ సిబ్బంది, ూూూ సిబ్బందిని కేటాయించామని జిల్లా ఎస్పీ , తెలిపారు. ముఖ్యమంత్రి గారు కాన్వాయ్ ట్రయిల్ రన్ నిర్వహించిన మార్కాపురం జిల్లా ఎస్పీ జిల్లా ఎస్పీ , భద్రతా ఏర్పాట్లను పరిశీలించి హెలిప్యాడ్ నుండి సభా వేదిక జరిగే ప్రాంతం వరకు నిర్వహించిన సి.యం , కాన్వాయ్ ట్రయిల్ రన్‌ను పర్యవేక్షించి అధికారులకు మరియు సిబ్బందికి పలు సూచనలు తెలియ చేశారు.
ముఖ్యమంత్రి , కాన్వాయ్ వచ్చేటప్పుడు బందోబస్త్ సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని, కాన్వాయ్ వెళ్లే మార్గంలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా స్పెషల్ పార్టీ, పోలీసు బృందాలు, పోలీసు జాగిలాలు, బాంబ్ స్క్వాడ్ బృందాలతో పోలీసులు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని, కాన్వాయ్ ప్రారంభం నుంచి ముఖ్యమంత్రి , కార్యక్రమం పూర్తయ్యేంత వరకూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా బాధ్యతాయుతంగా బందోబస్త్ విధులు నిర్వహిస్తూ సీఎం పర్యటనను విజయవంతంగా పూర్తి చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ , వెంట ఎస్ఎస్ జి అడిషనల్ ఎస్పీ ఎస్.వి.రమణ,నెల్లూరు అడిషనల్ ఎస్పీ శ్రీమతి సిహెచ్ సౌజన్య, పల్నాడు అడిషనల్ ఎస్పీ వి. సత్తిరాజు, డీఎస్పీలు, సిఐలు మరియు ఎస్ఐలు ఉన్నారు.....

# నమ్మకం ఫలిస్తోంది జిల్లా వచ్చేసింది...

**జిల్లా వచ్చేసింది... వెలిగొండపై ఆశ పెరిగింది**
**పారిశ్రామిక ప్రగతికి బాటలు పడాలి**
**మార్కాపురం జిల్లా ప్రజల మనోగతం**
**నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన**
**ఇంటింటికీ వెళ్లి తెలుగు తమ్ముళ్ల ఆహ్వానాలు**
**మార్కాపురంలో భారీ ఏర్పాట్లలో ఎమ్మెల్యే కందుల**
**ఫీడర్ కాలువ పనుల శంకుస్థాపన వద్ద ఎరిక్షన్‌బాబు**
**కనిగిరి, గిద్దలూరులో ఉగ్ర, అశోక్ విస్తృత పర్యటన**






**క్రైం కౌంటర్ న్యూస్ :** ఒంగోలు గత ఎన్నికలకు ఏడాది ముందు 2023 ఏప్రిల్ 19,20,21 తేదీలలో చంద్రబాబునాయుడు అప్పటి ఉమ్మడి జిల్లాలోని పశ్చిమప్రాంతంలో పర్యటించారు. తన జన్మదినవైన ఏప్రిల్ 20వ తేదీ మార్కాపురంలోనే ఉన్నారు. ఆరోజు అక్కడ ఆయన నిర్వహించిన రోడ్‌షోకు, సభకు ప్రజల నుంచి భారీ స్పందన లభించింది. ఆ సభలో ఆయన కూటమి ప్రభుత్వం రాగానే మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేస్తామని, వెలిగొండ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేస్తామని ప్రకటించారు. ఆ మరుసటిరోజే వైసీపీ ప్రభుత్వంలో మంత్రి సురేష్ ఆధ్వర్యంలో ఆపార్టీ శ్రేణులు ఎర్రగొండపాలెంలో చంద్రబాబు కార్యక్రమాన్ని అడ్డుకునే ప్రయత్నం చేసినా ప్రజలు ఘనస్వాగతం పలికి తమ మద్దతును తెలియజేశారు. గత ఎన్నికల్లో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జనం ఊహించిన దానికన్నా వేగంగా హామీల అమలుకు సీఎం శ్రీకారం పలికారు.

**మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటు**

ఈ ఏడాది జనవరి 1వ తేదీ నాటికే మార్కాపురం జిల్లా ఏర్పాటైంది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వెలిగొండ ప్రాజెక్టు పనులు పునఃప్రారంభమయ్యాయి. అవి ఇప్పుడు శరవేగంగా జరుగుతున్నాయి. జిల్లా ఏర్పాటుతో పాలన చేరువైంది. వెలిగొండ పనుల పురోగతికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యం ప్రజల్లో నమ్మకాన్ని పెంచింది. వెలిగొండ ప్రాజెక్టు తొలిదశ నిర్మాణం పూర్తయి ఈ ఏడాదిలోనే నీళ్లు అందు తాయన్న ఆశాభావాన్ని ప్రజలు వ్యక్తంచేస్తున్నారు. అదే అభిప్రాయాన్ని అన్నివర్గాల వారూ బహిరంగంగానే తెలుపుతున్నారు. రాజకీయ అభిప్రాయాలకు అతీతంగా సామాన్యప్రజలు కూడా ప్రభుత్వ విధానాన్ని సమర్థిస్తున్నామని చెప్పడం విశేషం.

**పారిశ్రామిక ప్రగతి అవసరం**

ఆర్థిక వెనుకబాటుతనం పోవాలంటే సాగు, తాగునీటిని అందించడంతోపాటు పారిశ్రామిక ప్రగతికి పునాది పడాలని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. జిల్లా ఏర్పాటు, వెలిగొండ పనుల విషయంలో సీఎం చంద్రబాబుపై ఏర్పడిన నమ్మకంతో ఆవిషయంలోనూ ప్రజా ప్రభుత్వం ముందడుగు వేస్తుందన్న నమ్మ కాన్ని వ్యక్తం చేస్తున్నారు.

**భారీ ఏర్పాట్లలో కందుల**

మార్కాపురం జిల్లాను చంద్రన్న జిల్లాగా నామకరణం చేయాలని ఇటీవల అసెంబ్లీలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి విజ్ఞప్తి చేశారు. 'ఇచ్చిన మాట ప్రకారం జిల్లా ఇచ్చారు. వెలిగొండ జలాలూ రాబోతున్నాయి. చంద్రబాబుకు ఘనస్వాగతం ద్వారా కృతజ్ఞతలు తెలుపుదాం' అంటూ ఆయన ఊరూరా చేస్తున్న ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది. మార్కాపురం నుంచి తర్లుబాడు వెళ్లే రోడ్డులో బుధవారం నిర్వహిస్తున్న సీఎం బహిరంగ సభకు ముఖ్యమంత్రి మధ్యాహ్నం 2.30 గంటలకు రానున్నారు. దీంతో ప్రజలకు ఇబ్బంది లేకుండా 40వేల మందికి భోజన ఏర్పాట్లను నారాయణరెడ్డి చేస్తున్నారు. మార్కాపురం పట్టణం నుంచి 15వేలు, నియోజకవర్గంలోని మిగిలిన ప్రాంతాల నుంచి మరో 15వేల మందికి పైగా హాజరయ్యే అవకాశం కనిపిస్తోంది. తదనుగుణంగా గ్రామస్థాయి నుంచి పార్టీశ్రేణులను సిద్ధం చేయడంలో ఆయన సఫలీకృతులయ్యారు.

**శంకుస్థాపన వద్ద ఎరిక్షన్‌బాబు**

వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్‌కు సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేసే ప్రాంతం ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో ఉంది. అక్కడ కార్యక్రమం జయప్రదాన్ని, నియోజకవర్గ ప్రజలను కదిలించే అంశాన్ని టీడీపీ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు పర్యవేక్షిస్తున్నారు. ముఖ్యనాయకులందరినీ ఇక్కడకు రప్పించడంతోపాటు మార్కాపురం సభకు నియోజకవర్గం నుంచి పెద్దసంఖ్యలో ప్రజలు హాజరయ్యేవిధంగా రెండురోజుల నుంచి రేయింబవళ్లు ప్రచారం చేస్తున్నారు. ప్రతి ఊరు నుంచి ప్రజలు కదిలివచ్చేలా ఏర్పాట్లు చేశారు. టీడీపీ ఒంగోలు లోక్‌సభ అధ్యక్షుడైన కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి మొత్తం కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించడంతోపాటు కనిగిరి నియోజకవర్గం నుంచి మార్కాపురం సభకు ప్రజలు తరలిరావాలని కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. గిద్దలూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి పర్యవేక్షణలో సీఎం సభకు తరలిరావాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

## సయ్యద్ మస్తాన్ వలి,కి నివాళులు అర్పించిన పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ....మార్కాపురం జిల్లా....** అర్ధవీడు మండలం మొహిద్దిన్ పురం గ్రామానికి చెందిన మండల విస్తరణ అధికారి ఇన్ ఛార్జ్ ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి అనారోగ్యంతో నిన్న మృతి చెందారు. గిద్దలూరు వైసిపి నాయకులు ఏపీ వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి మస్తాన్ వలి , భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. తర్వాత వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మస్తాన్ వలి మృతిపై విచారం వ్యక్తం చేశారు. అలానే అర్ధవీడు మాజీ ఎంపీపీ గొటికె రాజేశ్వర్ రెడ్డి,ఆకవీడు మాజీ సర్పంచ్ సూర పాండురంగారెడ్డి, చోళవీడు ఎంపిటిసి సుబ్బారాయుడు, కృష్ణారెడ్డి,రాచర్ల మండల వైసీపీ మాజీ కన్వీనర్ జఫ్రుల్లా ఖాన్,ముడియం వెంకట్రామిరెడ్డి,రంగారెడ్డి మరియు పలువురు వైసిపి నాయకులు మస్తాన్ వలికి నివాళులు అర్పించారు....

## నేడు వెలిగొండ ఫీడర్ కాలువ లైనింగ్ పనులకు శంకుస్థాపన

### మార్కాపురంలో బహిరంగ సభ, భారీ పోలీసు బందోబస్తు

### బాంబ్ స్క్వాడ్ విస్తృత తనిఖీలు, కాన్వాయ్ ట్రయల్ రన్



**క్రైం కౌంటర్ న్యూస్ :** మార్కాపురం/ పెద్దదోర్నాల, ఫిబ్రవరి 24 ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బుధవారం మార్కాపురం జిల్లాలో పర్యటించనున్నారు. దోర్నాల మండలం గంటవానిపల్లి వద్ద పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కాలువ పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం మార్కాపురంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన పాల్గొననున్నారు. అందుకు సంబంధించి అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

పార్కింగ్‌కు ప్రత్యేక ప్రదేశాలు

ముఖ్యమంత్రి సభ వద్దకు వచ్చే ప్రజలు, అధికారులు, వీఐపీలకు వేరువేరుగా పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. ప్రజల వాహనాలను ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి, కాశినాయన టెంపుల్ వద్ద నిలపాల్సి ఉంటుంది. ప్రభుత్వ అధికారుల వాహనాలకు సాయిబాలాజీ స్కూల్‌కు ఉత్తరం వైపు పార్కింగ్ ఏర్పాటు చేశారు. వీఐపీల వాహనాలు సాయిబాలాజీ స్కూల్‌కు దక్షిణం వైపు నిలపాల్సి ఉంటుంది.


ఫీడర్ కెనాల్ వద్ద...


రూ.456 కోట్లతో చేపట్టిన వెలిగొండ ఫీడర్ కాలువ పనులకు దోర్నాల మండలం గంటవానిపల్లి వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం శంకుస్థాపన చేయనున్నారు. అందుకు కలెక్టర్ రాజాబాబు పర్యవేక్షణలో అధికారులు అంతా సిద్ధం చేశారు. శిలాఫలకం, హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు. గంటవానిపల్లె నుంచి ఫీడర్ కాలువ వరకూ దాదాపు 2 కి.మీ తారురోడ్డును, రాకపోకలకు వీలుగా తీగలేరు వాగుపై బ్రిడ్జిని నిర్మించారు. దీంతో మా గ్రామానికి పండుగ వచ్చిందని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సీఎం పర్యటన ప్రాంతాన్ని బాంబుస్క్వాడ్ క్షుణ్ణంగా తనిఖీ చేసింది. హెలికాప్టర్‌తో ట్రయిల్ రన్ నిర్వహించారు. మంగళవారం ఉన్నతాధికారులు తుది పరిశీలన చేశారు. ముఖ్యమంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ పి. వెంకటేశ్, ప్రకాశం జేసీ కల్పనాకుమారి, మార్కాపురం సబ్‌కలెక్టర్ శివరామిరెడ్డి, కనిగిరి, గిద్దలూరు ఎమ్మెల్యేలు డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి, అశోక్‌రెడ్డి, టీడీపీ వైపాలెం ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు పాల్గొన్నారు.

1,500 మందితో పటిష్ట బందోబస్తు

ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు. బందోబస్తు కోసం ఇద్దరు ఏఎస్పీలు, 9 మంది డీఎస్పీలు, 37 మంది సీఐలు, 90 మంది ఎస్సైలతోపాటు 1,162 మంది కానిస్టేబుళ్లు, హోంగార్డులు, స్పెషల్‌పార్టీ పోలీసులను వినియోగిస్తున్నారు. వీరితోపాటు ఏపీఎస్పీ పోలీసులు, ఏఆర్ సిబ్బందిని కూడా కేటాయించారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ హర్షవర్ధన్‌రాజు తెలిపారు. సీఎం బహిరంగ సభ వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌ను బుధ వారం బాంబ్ స్క్వాడ్ క్షుణ్ణంగా తనిఖీ చేసింది. అక్క డి నుంచి సభా ప్రాంగణం వరకు సీఎం కాన్వాయ్ ట్రయల్ రన్ నిర్వహించారు.

## ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి స్వాగతం సుస్వాగతం ఇర్ఫాన్





**క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా....** ఈ నెల 25వ అనగా రేపు మార్కాపురం జిల్లా సందర్శిస్తూ, వెలిగొండ ప్రాజెక్టు భాగమైన అత్యంత కీలకమైన ఫిడర్ కెనాల్ మరమ్మత్తు పనులకు ?456 కోట్ల శంకుస్థాపన కార్యక్రమానికి మరియు మార్కాపురం జిల్లా ప్రకటించిన తర్వాత మొట్టమొదటి సారి మన ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ,కి మార్కాపురం జిల్లా, ఉమ్మడి ప్రకాశం జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలకు ( స్వాగతం సుస్వాగతం) మార్కాపురం పట్టణంలోని తర్లపాడు రోడ్ లోని సాయి బాలాజీ స్కూల్ ఎదుట ప్రాంగణంలో జరగబోయే ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సభకు ప్రజలు అందరూ స్వచ్ఛందంగా విచ్చేసి ముఖ్యమంత్రి ,కి తమ కృతజ్ఞతలు తెలియజేయాలని . మార్కాపురం జిల్లా గిద్దలూరు నియోజకవర్గం మైనారిటీ యువ నాయకులు ఇర్ఫాన్ కోరారు....

## మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి







**క్రైమ్ కౌంటర్ న్యూస్...** బెంగళూరులో రాజమహేంద్రవరానికి చెందిన ఏపీఐఐసీ మాజీ ఛైర్మన్, వైయస్ఆర్‌సీపీ నేత, శివరామ సుబ్రహ్మణ్యం కుమారుడి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులు నాగ ఉమా యజిజత, యశ్వంత్‌లను ఆశీర్వదించడం జరిగింది....

## మస్తాన్ వలి ,కి అశ్రు నయనాలతో వీడ్కోలు పలికిన ప్రజా ప్రతినిధులు.



**క్రైమ్ కౌంటర్ న్యూస్... మార్కాపురం జిల్లా....** అర్ధవీడు మండలం మొహిద్దీన్ పురం గ్రామానికి చెందిన మండల విస్తరణ అధికారి గౌరవనీయులు శ్రీ సయ్యద్ మస్తాన్ వలి , భౌతిక కాయానికి మార్కాపురం వైసీపీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, కంభం సర్పంచ్ పల్నాటి బోడయ్య పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇంకా పలువురు నేతలు ప్రజా ప్రతినిధులు పాల్గొని నివాళులు అర్పించారు. మస్తాన్ వలి ,కి తుది వీడ్కోలు పలికారు....


## నేటి సి ఎం చంద్రబాబు సభను జయప్రదం చేయండి..

షేక్ హాజీ గౌస్ (పామూరు మండల ప్రధాన కార్యదర్శి)



**పామూరు, ఫిబ్రవరి 24, క్రైం కౌంటర్** ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, నియోజకవర్గ శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహరెడ్డి అదేశాలమేరకు పామూరు మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి షేక్ హాజి గౌస్ ఆధ్వర్యంలో నేడు వెలుగొండ ప్రాజెక్ట్ మార్కాపురంలో జరిగే బహిరంగ సభకు టిడిపి కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరుకావాలని ఒక ప్రకటనలో కోరారు.





నవ్యాంధ్ర
వికలాంగుల హక్కుల సేవా సమితి
ఆంధ్రప్రదేశ్
షేక్. కాలేషా రాష్ట్ర అధ్యక్షులు
9177668677
రి.నెం. :256
Date 24.02.2026
STATE PRESIDENT
NAVYANDHRA VIKALANGULA
HAKKULA SEVA SAMITHI

**క్రైమ్ కౌంటర్ న్యూస్...** ఈరోజు అమరావతి సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు డోలా. బాల వీరాంజనేయ స్వామి , కార్యాలయంలో బ్యాక్ లాక్ పోస్టుల నోటిఫికేషన్ విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో ఉమ్మడి కృష్ణాజిల్లా, ఉమ్మడి గుంటూరు జిల్లా, నెల్లూరు జిల్లాలతో పాటు మరికొన్ని జిల్లాలలో రోస్టర్ వెరిఫికేషన్ పూర్తిస్థాయిలో జరగటం లేదని తెలిపిన నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్. కాలేషా..

వివరాలలోకి వెళితే..

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దివ్యాంగులకు మూడు సంవత్సరాల తరువాత బ్యాక్లాగ్ పోస్టుల నోటిఫికేషన్ జీ.వో. ఎం.ఎస్. నెంబర్. 15 ను తేదీ.14/11/2025 న విడుదల చేసి, నెలలు గడుస్తున్న ఉమ్మడి కృష్ణాజిల్లా, ఉమ్మడి గుంటూరు జిల్లా, నెల్లూరు జిల్లాలతో పాటు మరికొన్ని జిల్లాలలో పూర్తిస్థాయిలో రోస్టర్ వెరిఫికేషన్ జరగటం లేదని దానికి అసిస్టెంట్ డైరెక్టర్ ల నిర్లక్ష్యమే ప్రదాన కారణమని ఆ నెపం రాని ప్రభుత్వశాఖల మీద నెట్టు వేస్తున్నారు దీనివల్ల అర్హులైన దివ్యాంగులు నష్టపోతారని కొన్ని జిల్లాలలో దివ్యాంగులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరటం జరిగింది. గుంటుపల్లి. సతీష్, లక్ష్మీ, అభిరామ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు...

# సినిమా



## ఉస్తాద్ భగత్ సింగ్‌లో అవేం ఉండవు..

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాపై ఇండస్ట్రీలో భారీ అంచనాలున్నాయి. ఇటీవల విడుదలైన 'ఆరా ఆఫ్ ఉస్తాద్' పాటకు వస్తున్న అద్భుతమైన రెస్పాన్స్ చూసి... పవన్ కళ్యాణ్ ప్రస్తుత రాజకీయ ఇమేజ్‌కు తగ్గట్టుగా సినిమాలో పవర్ ఫుల్ పొలిటికల్ సెటైర్లు, డైలాగులు ఉంటాయని అభిమానులు లెక్కలేసుకున్నారు. అయితే అందరి అంచనాలను తలకిందులు చేస్తూ.. సినిమాలో ఎలాంటి రాజకీయ అంశాలు, సెటైర్లు, రెఫరెన్సులు ఉండవని దర్శకుడు హరీష్ శంకర్ తాజాగా తేల్చి చెప్పారు. పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం హోదాలో ఉన్నప్పటికీ, ఈ సినిమా పూర్తిగా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా మాత్రమే ప్రేక్షకుల ముందుకు రాబోతోందని స్పష్టం చేశారు.సినిమాలో పాలిటిక్స్‌కు సంబంధించినవి ఏమీ ఉండవని ముందుగానే దర్శకుడు ప్రకటించడం వెనక ఒక స్పష్టమైన వ్యూహం, ఓ బలమైన కారణం ఉంది. సినిమాను రాజకీయాలతో ముడిపెట్టవద్దని, ఎవరినీ ఉద్దేశించి వ్యక్తిగతంగా లేదా ఏ రాజకీయ పార్టీని టార్గెట్ చేస్తూ డైలాగులు ఉండకూడదని పవన్ కళ్యాణ్ మొదటి రోజే హరీష్ శంకర్‌కు కచ్చితమైన ఆదేశాలు ఇచ్చారు. రాజకీయంగా సైద్ధాంతిక విభేదాలు ఉన్నప్పటికీ ప్రకాష్ రాజ్ లాంటి నటులతో పవన్ ఈ సినిమాలో కలిసి పనిచేయడమే ఆయన ఆలోచనా విధానానికి నిదర్శనం. అభిమానులు కేవలం పొలిటికల్ పంచ్‌ల కోసమే థియేటర్లకు వచ్చి నిరాశ చెందకూడదనే ఉద్దేశ్యంతోనే.. అంచనాలను బ్యాలెన్స్ చేయడానికి, అలాగే విడుదలకు ముందు అనవసర వివాదాలకు తావివ్వకుండా ఉండటానికి హరీష్ శంకర్ ఈ విషయాన్ని ముందుగానే క్లారిటీ ఇచ్చారు.

అంతా బాగానే ఉన్నా.. పొలిటికల్ రిఫరెన్స్‌లు లేకపోతే రాజకీయంగా పవన్ సినిమా ఎలాంటి ఇంపాక్ట్ చూపుతుంది? అనే ప్రశ్న అందరిలోనూ మెదులుతోంది. వాస్తవానికి ఒక వర్గాన్ని టార్గెట్ చేసే డైలాగ్స్ లేకపోవడం వల్ల సినిమా రీచ్ మరింత పెరుగుతుంది. పవన్ కళ్యాణ్‌కు రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల్లోనూ, వర్గాల్లోనూ అభిమానులు ఉన్నారు. సినిమాను పూర్తిగా పాలిటిక్స్‌కు దూరంగా ఉంచడం వల్ల, సగటు ప్రేక్షకుడు ఎలాంటి పక్షపాతం లేకుండా స్వచ్ఛమైన సినిమాను ఎంజాయ్ చేయగలుగుతారు. పవన్ కళ్యాణ్ మాస్ అప్పీల్‌ను, ఆయన ఆరాను ఇది మరింత పెంచుతుంది. పొలిటికల్ అంశాలు, సెటైర్లు లేకుండా ఉస్తాద్ నిలబడతాడా? అంటే కచ్చితంగా నిలబడతాడనే సమాధానమే వినిపిస్తోంది. గతంలో వీళ్ళిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన ఇండస్ట్రీ హిట్ గబ్బర్ సింగ్ కేవలం వినోదం, పవన్ కళ్యాణ్ స్వాగ్, మేనరిజమ్స్ పైనే ఆధారపడి సంచలనం సృష్టించింది.ఉస్తాద్ భగత్ సింగ్‌లో కూడా పొలిటికల్ పంచ్‌లు లేకపోయినా.. పవన్ మార్క్ కామెడీ, హై-వోల్టేజ్ యాక్షన్, దేవి శ్రీ ప్రసాద్ మ్యూజిక్, అన్నింటికీ మించి ఫ్యాన్స్‌కి కావాల్సిన హీరో ఎలివేషన్స్ పుష్కలంగా ఉంటాయని డైరెక్టర్ హామీ ఇస్తున్నారు. రోజుకు 18 గంటల పాటు కష్టపడి పవన్ ఈ సినిమా కోసం పనిచేశారు కాబట్టి, ఆయన ఎనర్జీ, స్క్రీన్ ప్రెజెన్స్ పక్కా కమర్షియల్ మీల్స్ లాగా వర్కౌట్ అవుతాయి. మొత్తమ్మీద చూసుకుంటే.. 'ఉస్తాద్ భగత్ సింగ్' ఒక రాజకీయ అస్త్రంలా కాకుండా.. అభిమానులకు సగటు, అలాగే ప్రేక్షకులకు ఒక పూర్తి స్థాయి విందు భోజనంలా రాబోతోంది. రాజకీయాలకు, సినిమాకు మధ్య స్పష్టమైన గీత గీయడం పవన్ కళ్యాణ్ మెచ్యూరిటీని సూచిస్తుంది. కేవలం ఎలివేషన్స్, ఎంటర్‌టైన్‌మెంట్ మాత్రమే నమ్ముకుని బరిలోకి దిగుతున్న ఈ చిత్రం.. కంటెంట్ బలంగా ఉంటే పొలిటికల్ వివాదాలతో పనిలేకుండానే బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటగలదు. మార్చి 26న విడుదల కానుంది ఈ చిత్రం.





## వెల్లుల్లి టీతో ఎన్ని లాభాలో..

గుండె ఆరోగ్యం నుంచి బరువు తగ్గడం వరకు, రోగనిరోధక శక్తిని పెంచడం నుంచి కొలెస్ట్రాల్ తగ్గించడం వరకు వెల్లుల్లి టీ చేసే మేలు అంతా ఇంతా కాదు. వందల రూపాయల మాత్రల కంటే, వంటగదిలో అతి తక్కువ ధరకు దొరికే వెల్లుల్లి మన శరీరానికి ఎక్కువ రక్షణ కల్పిస్తుంది. మరి ఈ అద్భుతమైన టీని ఎలా తయారు చేయాలి? ఎవరు తాగకూడదో ఇప్పుడు సవివరంగా తెలుసుకుందాం.వెల్లుల్లి టీ వల్ల కలిగే ప్రయోజనాలు:

గుండెకు రక్ష: వెల్లుల్లి టీ రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, రక్త నాళాల్లోని అడ్డంకులను తొలగిస్తుంది. ఇది రక్తపోటును నియంత్రిస్తూ గుండెపోటు ముప్పును తగ్గిస్తుంది.

రోగనిరోధక శక్తి: వెల్లుల్లిలోని అల్లిసిన్ బ్యాక్టీరియా వైరస్‌లను నాశనం చేస్తుంది. జలుబు, దగ్గు, శ్లేష్మం వంటి సమస్యలతో బాధపడేవారికి ఇది గొప్ప ఉపశమనం.

బరువు తగ్గడం: ఇది శరీర జీవక్రియను వేగవంతం చేసి, అవాంఛిత కొవ్వును కరిగించడంలో సహాయపడుతుంది. జీర్ణక్రియను మెరుగుపరచి గ్యాస్ సమస్యలను దూరం చేస్తుంది.

వెల్లుల్లి టీ తయారీ విధానం

వెల్లుల్లిని మరీ ఎక్కువగా మరిగిస్తే అందులోని ఔషధ గుణాలు నశిస్తాయి. కాబట్టి ఈ పద్ధతి పాటించండి:

2 లేదా 3 వెల్లుల్లి రెబ్బలను తీసుకుని పొట్టు తీసి బాగా నలపాలి.

నలిపిన వెల్లుల్లిని 10 నిమిషాల పాటు గాలిలో ఉంచాలి (అప్పుడే అల్లిసిన్ విడుదలవుతుంది).

ఒక గ్లాసు నీటిని మరిగించి, స్టవ్ ఆపివేసి, అందులో ఈ వెల్లుల్లి వేసి 5 నిమిషాలు మూత పెట్టి ఉంచాలి.

ఆ తర్వాత వడకట్టి, కొద్దిగా నిమ్మరసం, తేనె కలిపి తాగాలి.

ఎవరు తాగకూడదు?

రోజుకు ఒక కప్పు వెల్లుల్లి టీ సరిపోతుంది. అతిగా తాగితే గుండెల్లో మంట లేదా కడుపులో అల్సర్ వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా తీవ్రమైన అల్సర్ ఉన్నవారు, శస్త్రచికిత్స జరగబోయే వారు, మరియు రక్తాన్ని పలుచబరిచే మందులు వాడేవారు వైద్యుడిని సంప్రదించిన తర్వాతే దీనిని తీసుకోవాలి.

గమనిక: ఇది కేవలం సమాచారం మాత్రమే. సంస్థ దీనికి బాధ్యత వహించదు. ఏదైనా కొత్త ఆరోగ్య అలవాటును ప్రారంభించే ముందు మీ వైద్యుడిని సంప్రదించడం మంచిది.



## కివీ పండు తొక్క తీసి పారేస్తున్నారా?.

విటమిన్ సి అధికంగా ఉండే పండల్లో కివి ముందు వరుసలో ఉంటుంది. అంతటి పోషకాలున్న ఈ పండు గుజ్జులోనే కాదు పై పొరలో కూడా ఎన్నో ప్రయోజనాలున్నాయట. కివీ తొక్క తినడం వల్ల కలిగే అద్భుత ప్రయోజనాలు ఏంటి? ఆ పైన ఉండే పీచు ఇబ్బంది లేకుండా ఎలా తినాలో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.

1. జీర్ణక్రియకు ప్రాణం:

కివీ తొక్కలో ఉండే అధిక పీచు పదార్థం పేగుల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇది మలబద్ధకాన్ని వదిలించడమే కాకుండా, రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి ఇది ఒక బెస్ట్ ఆప్షన్.

2. రోగనిరోధక శక్తి పెంపు:

కివీ తొక్కలో విటమిన్ సి ఇ సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరానికి సహజమైన రక్షణ కవచంలా పనిచేస్తాయి. ఇందులోని యాంటీ మైక్రోబియల్ గుణాలు హానికర బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ల నుండి మనల్ని కాపాడతాయి.

3. మెరిసే చర్మం:

వృద్ధాప్య ఛాయలను తగ్గించడంలో కివీ తొక్క అద్భుతంగా పనిచేస్తుంది. విటమిన్ ఇ చర్మం పొడిబారకుండా చూస్తుంది. కొంతమంది సహజ సౌందర్యం కోసం దీనిని ఫేస్ స్క్రబ్‌లలో కూడా ఉపయోగిస్తారు.

4. వ్యాధుల నుండి రక్షణ:

ఇందులోని ఫ్లేవనాయిడ్స్ శరీరంలో వాపును తగ్గిస్తాయి. గుండె జబ్బులు, మధుమేహం క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల ముప్పును తగ్గించడంలో కివీ తొక్క సహాయపడుతుంది.

5. పర్యావరణానికి మేలు:

పండును పూర్తిగా తొక్కతో సహా తినడం వల్ల ఆహార వృధాను తగ్గించవచ్చు. ఇది పర్యావరణానికి మనం చేసే చిన్న సహాయం.

కివీ తొక్కపై ఉండే పీచు పోవాలంటే ఏం చేయాలి?

చాలామంది కివీ పైన ఉండే పీచు చూసి తినడానికి ఇష్టపడరు. కానీ దీన్ని సులభంగా తొలగించవచ్చు:

క్లీనింగ్: పండును తినేముందు వెజిటబుల్ బ్రష్ లేదా గరుకుగా ఉండే గుడ్డతో మెల్లగా రుద్ది కడిగితే పీచు పోతుంది.

గోల్డెన్ కివీ: సాధారణ కివీ కంటే 'గోల్డెన్ కివీ' తొక్క పలచగా ఉంటుంది మరియు పీచు తక్కువగా ఉంటుంది.

స్మూతీస్: కివీని తొక్కతో సహా ముక్కలుగా కోసి స్మూతీస్‌లో బ్లెండ్ చేస్తే పీచు అసలు తెలియదు.

## వరల్డ్ కప్ నుంచి భారత్ అవుట్?

టీ20 వరల్డ్ కప్ 2026లో డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగిన టీమిండియా ఇప్పుడు ఇంటిదారి పట్టే పరిస్థితిలో ఉంది. పాయింట్ల పట్టికను చూస్తే, భారత్ ఉన్న గ్రూప్ నుంచి వెస్టిండీస్, సౌతాఫ్రికా జట్లు సెమీఫైనల్‌కు దూసుకెళ్లడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. అసలు వరల్డ్ ఛాంపియన్ అని పిలుచుకునే మన జట్టుకు ఈ దుస్థితి ఎందుకు వచ్చింది? ఎవరు దీనికి బాధ్యులు? ప్రధానంగా ముగ్గురు ఆటగాళ్ల పేలవ ప్రదర్శనే భారత జట్టును ఈ క్లిష్ట స్థితిలోకి నెట్టిందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఆ ముగ్గురు విలన్లు ఎవరో చూద్దాం.మొదటి పేరు అభిషేక్ శర్మ. భారత జట్టుకు బలమైన ఆరంభాన్ని ఇవ్వాల్సిన బాధ్యత కలిగిన ఈ ఓపెనర్, ఈ వరల్డ్ కప్‌లో ఘోరంగా విఫలమయ్యాడు. నాలుగు ఇన్నింగ్స్‌ల్లో కలిపి ఆయన చేసిన పరుగులు కేవలం 15 మాత్రమే. ఇందులో వరుసగా మూడు సార్లు డకౌట్ (సున్నాకే అవుట్) అయ్యి హాట్రిక్ నమోదు చేయడం గమనార్హం. ఓపెనర్ సరైన పునాది వేయకపోవడంతో మిగిలిన బ్యాటర్లు ఒత్తిడికి లోనయ్యారు. జట్టు స్కోరును కనీసం ముందుకు తీసుకెళ్లలేక అభిషేక్ చతికిలపడటం టీమ్ ఇండియా కొంపముంచింది.

రెండో ఆటగాడు తిలక్ వర్మ. 2025 ఆసియా కప్ ఫైనల్లో అద్భుతమైన ఇన్నింగ్స్‌తో భారత్‌ను గెలిపించిన హీరో, ఇప్పుడు జీరోగా మారాడు. ఈ వరల్డ్ కప్‌లో ఐదు ఇన్నింగ్స్‌ల్లో కలిపి కేవలం 107 పరుగులు మాత్రమే చేశాడు. స్ట్రైక్ రేట్ 119 మాత్రమే ఉండటం, కనీసం ఒక్క హాఫ్ సెంచరీ కూడా చేయకపోవడం తిలక్ వైఫల్యానికి నిదర్శనం. సగటు కేవలం 21.40 వద్దే ఆగిపోయింది. అభిషేక్ విఫలమైనప్పుడు మిడిల్ ఆర్డర్‌లో తిలక్ ఆదుకుంటాడని మేనేజ్మెంట్ ఆశించినా, ఆయన ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోలేకపోయాడు.ఇక మూడో వ్యక్తి వాషింగ్టన్ సుందర్. గాయం నుంచి కోలుకున్న తర్వాత నేరుగా సూపర్-8 వంటి కీలక మ్యాచ్‌లో సుందర్‌కు అవకాశం ఇచ్చారు. వైస్ కెప్టెన్ అక్షర్ పటేల్‌ను కాదని మరీ సుందర్‌ను తీసుకున్న మేనేజ్మెంట్ నమ్మకాన్ని ఆయన వమ్ము చేశాడు. ఐదో నంబర్‌లో బ్యాటింగ్‌కు వచ్చి కేవలం 11 పరుగులు మాత్రమే చేశాడు. ఇక బౌలింగ్‌లోనైనా మ్యాజిక్ చేస్తాడనుకుంటే ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. ఇలా కీలక ఆటగాళ్లు చేతులెత్తేయడంతో టీమిండియా సెమీస్ రేసులో వెనుకబడిపోయింది.



## సూర్యసేన సెమీస్ చేరాలంటే ఏం జరగాలి? రన్ రేట్ లెక్కలు ఇవే

టీ20 వరల్డ్ కప్ 2026 ఇప్పుడు ఒక క్లైమాక్స్ సినిమాను తలపిస్తోంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన టీమిండియా ప్రతి మ్యాచ్ చావో రేవో అన్నట్లుగా మారింది. సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని భారత జట్టు సెమీఫైనల్ చేరాలంటే కేవలం గెలిస్తే సరిపోదు.. అదృష్టం కూడా తోడవ్వాలి. ముఖ్యంగా సౌతాఫ్రికా చేతిలో ఎదురైన 76 పరుగుల ఘోర పరాజయం భారత్ నెట్ రన్ రేట్‌ను మైనస్ (-3.800)కి పడదోసింది. ఇప్పుడు మన జట్టు గండం గట్టెక్కాలంటే జింబాబ్వేపై జరగబోయే మ్యాచ్‌లో మామూలు విజయం సరిపోదు, ఒక భారీ విధ్వంసం సృష్టించాల్సిందే. జింబాబ్వేను చిత్తుగా ఓడించి రన్ రేట్‌ను పెంచుకుంటేనే, ఆ తర్వాత వెస్టిండీస్‌తో జరిగే పోరులో మనకు అవకాశం ఉంటుంది.ప్రస్తుతం పాయింట్ల పట్టికలో వెస్టిండీస్ ం5.350 రన్ రేట్‌తో అగ్రస్థానంలో ఉంటే, సౌతాఫ్రికా ం3.800 తో రెండో స్థానంలో ఉంది. భారత్ మూడో స్థానంలో పడిపోయింది. ఫిబ్రవరి 26న జింబాబ్వేతో జరగబోయే మ్యాచ్‌లో భారత్ ఎంత భారీగా గెలవాలో ఒకసారి లెక్కలు వేసి చూద్దాం. ఒకవేళ భారత్ మొదట బ్యాటింగ్ చేసి 220 పరుగులు చేస్తే.. జింబాబ్వేను కనీసం 120 పరుగుల లోపే కట్టడి చేయాలి. అంటే 100 పరుగుల కంటే ఎక్కువ తేడాతో గెలిస్తేనే రన్ రేట్ గణనీయంగా మెరుగుపడుతుంది. అలా కాకుండా జింబాబ్వే మొదట బ్యాటింగ్ చేసి 150-160 పరుగులు చేస్తే, భారత్ ఆ లక్ష్యాన్ని కేవలం 11 లేదా 12 ఓవర్లలోనే ఫినిష్ చేయాలి. అప్పుడే మన రన్ రేట్ పాజిటివ్‌లోకి వచ్చి పటిష్టంగా మారుతుంది.

అయితే ఈ లెక్కలు వేయడం సులభమే కానీ, మైదానంలో అమలు చేయడం కష్టం. ఎందుకంటే ఈ వరల్డ్ కప్‌లో జింబాబ్వే మామూలు ఫామ్‌లో లేదు. లీగ్ స్టేజ్‌లోనే ఆస్ట్రేలియా, శ్రీలంక వంటి దిగ్గజ జట్లనే ఓడించి సెన్సేషన్ క్రియేట్ చేసింది. కాబట్టి వాళ్లను తక్కువ అంచనా వేయడానికి వీల్లేదు. భారత్ సెమీస్ చేరడానికి ఉన్న మెయిన్ ఈక్వేషన్స్ ఒకసారి పరిశీలిస్తే పరిస్థితి ఎంత సంక్లిష్టంగా ఉందో అర్థమవుతుంది.సెమీఫైనల్ ఈక్వేషన్ -- 1 (సౌతాఫ్రికా సాయం చేస్తే)

ఒకవేళ టీమిండియా తన మిగిలిన రెండు మ్యాచుల్లో (జింబాబ్వే, వెస్టిండీస్) గెలిస్తే భారత్ ఖాతాలో 4 పాయింట్లు చేరుతాయి. అదే సమయంలో సౌతాఫ్రికా జట్టు వెస్టిండీస్‌ను ఓడించాలి. అప్పుడు వెస్టిండీస్ 2 పాయింట్లతోనే ఆగిపోతుంది. ఫలితంగా భారత్, సౌతాఫ్రికా నేరుగా సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. ఇక్కడ నెట్ రన్ రేట్‌తో పెద్దగా ఇబ్బంది ఉండదు.

సెమీఫైనల్ ఈక్వేషన్ - 2 (వెస్టిండీస్ గెలిస్తే)

ఒకవేళ వెస్టిండీస్ జట్టు సౌతాఫ్రికాను ఓడించిందనుకోండి.. అప్పుడు పరిస్థితి మరింత జటిలం అవుతుంది. అప్పుడు భారత్ తన రెండు మ్యాచులను భారీ తేడాతో గెలవాల్సి ఉంటుంది. ముఖ్యంగా జింబాబ్వేపై 100 పరుగుల తేడాతో గెలిచి, వెస్టిండీస్‌ను కూడా ఓడిస్తే.. అప్పుడు భారత్, వెస్టిండీస్ చెరో 4 పాయింట్లతో నిలుస్తాయి. అప్పుడు ఎవరి రన్ రేట్ ఎక్కువగా ఉంటే వాళ్లే సెమీస్ వెళ్తారు.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com